జ్వాల తెలుగు న్యూస్

RNI NO: TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

23 మార్చి 2026 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 114

స్కిల్డ్ యూత్ ..

# బ్రైట్ ఫ్యూచర్

## తెలంగాణ విద్యా వ్యవస్థలో భారీ సంస్కరణ




**'స్కిల్స్ వర్సిటీ' పరిధిలోకి ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలు**

**పరిశ్రమల శాఖ నుంచి ఉన్నత విద్యాశాఖకు బదిలీ**

**యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఇక 'పవర్ హౌస్'.**

**113 పాలిటెక్నిక్, 282 ఐటీఐలు ఇక వర్సిటీ నియంత్రణలోకి..**

**ఫ్యూచర్ సిటీలో శాశ్వత ప్రాంగణం**

**వేలాది మందికి గ్లోబల్ జాబ్ మార్కెట్ యాక్సెస్**

**హైదరాబాద్ మార్చి 22:** తెలంగాణలోని సాంకేతిక విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని యువతకు కేవలం డిగ్రీలు మాత్రమే కాకుండా, పరిశ్రమలకు అవసరమైన అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా 'తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' పరిధిని భారీగా విస్తరించింది.

**ఏకీకృత విద్యా వ్యవస్థ**

రాష్ట్రంలోని 113 పాలిటెక్నిక్ కళాశాలలు, 63 ప్రభుత్వ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు), మరియు 219 ప్రైవేట్ ఐటీఐలను ఈ స్కిల్స్ వర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చారు. ఈ విప్లవాత్మక మార్పు వల్ల ఇప్పటివరకు పాలిటెక్నిక్ కోర్సులను పర్యవేక్షించిన రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి రద్దు కానుంది. ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి.. ఇప్పటివరకు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఉన్న స్కిల్స్

మిగతా 2లో

జైలు గోడల మధ్య....

# ఊపిరాడని రద్దీ !

## జైలు సంస్కరణలు అనివార్యం

### సుప్రీంకోర్టు సంచలన విచారణ!

దేశవ్యాప్తంగా జైళ్లలో సామర్థ్యానికి మించి ఖైదీలు ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ రద్దీని నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు, జైళ్లలో అందుబాటులో ఉన్న వసతులపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. జైళ్ల స్థితిగతులపై దాఖలైన పిటిషన్‌ను సుమోటోగా విచారించిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది.



2

హోర్ముజ్ జలసంధిపై

# ఉత్కంఠ

**అంతర్జాతీయ దేశాల రక్షణకు అమెరికా భరోసా**

**క్షిపణి కేంద్రాలు, నేవీ, ఎయిర్ ఫోర్స్ ధ్వంసం..**

**ఇరాన్ ఇండస్ట్రియల్ బేస్‌పై భారీ దెబ్బ!**

**ఇజ్రాయెల్, సౌదీ అరేబియా మిత్రపక్షాల రక్షణకు పెద్దపీట**

**ట్రంప్ కీలక ప్రకటన**



2


# ఓటర్లకు ఈసీ 'రెడ్ కార్పెట్'

**పోలింగ్ బూత్‌లలో ఫైవ్ స్టార్ సౌకర్యాలు**

**మొబైల్ ఫోన్ టెన్షన్ ఇక లేదు!**

**పూర్తైన ఈవీఎంల ర్యాండమైజేషన్**

2






## కాంగ్రెస్‌కు 'జీవన్' మరణ శాసనం

**40 ఏళ్ల బంధానికి గుడ్ బై.. 25న రాజీనామా**

**ఫిరాయింపుల సెగకు సీనియర్ బలి..**

**20 నెలల మానసిక క్షోభ అవమానాలు భరిస్తూ ఉండలేనంటూ భావోద్వేగ లేఖ**

2

# కట్టెల పొయ్యే దిక్కు..

**ఉమ్మడి ఆదిలాబాద్‌లో గ్యాస్ సెగ**

**ఏజెన్సీల వద్ద వినియోగదారుల పడిగాపులు!**

**గ్యాస్ కొరత లేదు.. కాని డెలివరి కావడం లేదు!**

**క్షేత్రస్థాయిలో వినియోగదారుల అవస్థలు.**

**మెసేజ్ వస్తోంది.. సిలిండర్ రావడం లేదు!**

**గ్యాస్ ఏజెన్సీల తీరుపై ప్రజల ఆగ్రహం.**



**ఆదిలాబాద్ మార్చి 22:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా వంట గ్యాస్ వినియోగదారులకు తిప్పలు తప్పడం లేదు. గ్యాస్ కొరత లేదని అధికార యంత్రాంగం చెబుతున్నా, వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో గ్యాస్ సిలిండర్ల కోసం వినియోగదారులు ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్నారు.

**డెలివరీ కాకుండానే 'సక్సెస్' మెసేజ్‌లు!**

చాలా మంది వినియోగదారులకు సిలిండర్ చేతికి అందకముందే


మిగతా 2లో

సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా

# ఎగిరేయండి

## గెలిచిన వారికి మంత్రి పదవి పక్కా

### సీఎం రేవంత్ రెడ్డి హామీ!



**రూ. 3,600 కోట్ల 'రైతు భరోసా' విడుదల..**

**45 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు**

**రాజకీయాలు ఎన్నికల వరకే..**

**అభివృద్ధిలో వివక్ష చూపను**

**మహిళా సాధికారతకు పెద్దపీట**

**కోటి మంది తల్లులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం**

**నర్మెట పామాయిల్ ఫ్యాక్టరీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ**

**సిద్దిపేట మార్చి 22:** తెలంగాణ రాష్ట్రంలో పంటల విధానంలో విప్లవాత్మక మార్పులు రావాలని, రైతులు లాభదాయకమైన పామాయిల్ సాగు వైపు మళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నూతనంగా నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని మంత్రులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో రూ. 3,600 కోట్ల రైతు భరోసా తొలి విడత నిధులను

మిగతా 2లో

అదుపుతప్పిన వేగం

# చిధ్రమైన ఆటో..

**క్షతగాత్రులంతా కొడంగల్ మండలం ధర్మాపూర్ తండావాసులుగా గుర్తింపు**

**హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు**

**కేసు నమోదు**

**ప్రాణాపాయ స్థితిలో ఐదుగురు బాధితులు**

2





# భక్తుల సందోహం

**కిటకిటలాడుతున్న క్యూలైన్లు..**

**స్వామివారి దర్శనానికి గంటల నిరీక్షణ!**

2




## అట్టహాసంగా 'స్ప్రౌట్ స్కూల్' ఆరో బ్రాంచ్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా విచ్చేసిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### మలేషియాలోనూ విస్తరించిన విద్యా సంస్థలు..

### పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం



**అమీన్‌పూర్ మార్చి 22:మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని 5వ వార్డు పరిధిలోని శిల్ప ఎంక్లేవ్ కాలనీలో 'స్ప్రౌట్ స్కూల్' నూతన బ్రాంచ్‌ను స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ మహదేవ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరి, యువ నాయకుడు రుశ్వంత్ రెడ్డి మరియు స్కూల్ చైర్మన్ రఘురాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిఖరాగ్రానికి విద్యా ప్రమాణాలు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అమీన్‌పూర్ ప్రాంతంలో విద్యా సంస్థలు విస్తరించడం శు భపరిణామమని కొనియాడారు. "స్ప్రౌట్ స్కూల్ కేవలం మన తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, అంతర్జాతీయంగా మలేషియాలోనూ రెండు బ్రాంచ్‌లను విజయవంతంగా నిర్వహిస్తుండటం గర్వకారణం. మన ప్రాంతంలో ఇది ఆరో బ్రాంచ్ కావడం వారి విద్యా ప్రమాణాలకు నిదర్శనం. ఆర్టీసీ కాలనీ, పీజీఆర్ మాదాపూర్ హిల్స్, మీర్‌పేట్ వంటి ప్రాంతాల్లో ఇప్పటికే శాఖలను ఏర్పాటు చేసి, ఇప్పుడు శిల్ప ఎంక్లేవ్‌లో అధునాతన వసతులతో పాఠశాలను తీసుకురావడం అభినందనీయం. పేద, మధ్యతరగతి విద్యార్థులకు కూడా అంతర్జాతీయ స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చిన రఘురాం రెడ్డిని అభినందిస్తున్నాను" అని తెలిపారు.

వార్డు అభివృద్ధిలో అందరి సహకారం: మాజీ కౌన్సిలర్ మహదేవ రెడ్డి

మాజీ కౌన్సిలర్ మహదేవ రెడ్డి మాట్లాడుతూ.. 5వ వార్డు పరిధిలో విద్యా, మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. "ఎమ్మెల్యే గారి మార్గదర్శకత్వంలో, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి, నందారం నరసింహ గౌడ్ గారి సహకారంతో వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశాం. స్ప్రౌట్ స్కూల్ చైర్మన్ రఘురాం రెడ్డి మాకు అత్యంత సన్నిహితులు. వారు విద్యను వ్యాపారంగా చూడకుండా, ఒక సామాజిక బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఈ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం" అని పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే మా ప్రాధాన్యత: స్కూల్ చైర్మన్ రఘురాం రెడ్డి

పాఠశాల చైర్మన్ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలను ఒక దేవాలయంగా భావిస్తామని తెలిపారు. "మాపై నమ్మకంతో పిల్లలను పంపే తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తాం. టీచర్లు, ప్రిన్సిపల్స్ అందరం కలిసికట్టుగా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతాం. మా ఎదుగుదలలో మాజీ కౌన్సిలర్ మహదేవ రెడ్డి అన్న గారి ప్రోత్సాహం ఎంతో ఉంది. వారు అడిగిన వెంటనే ఇక్కడ బ్రాంచ్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారు. మా ఆరో బ్రాంచ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి మరియు ఇతర ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది మరియు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 25 న కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తా : జీవన్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి, మార్చి 22(:** కాంగ్రెస్ లో కొనసాగలేనంటూ జగిత్యాల కార్యకర్తలకు సీనియర్ నేత టి.జీవన్ రెడ్డి లేఖ రాశారు. ఈ నెల 25న కాంగ్రెస్ కు రాజీనామా చేస్తానని అందులో పేర్కొన్నారు. గత 20 నెలలుగా పార్టీలో మానసిక క్షోభకు గురవుతున్నానని తెలిపారు. అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగలేనని చెప్పారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, అందరి సలహాలు, సూచనలతో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని లేఖలో పేర్కొన్నారు. 'నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి' అని కార్యకర్తలను కోరారు.

# దోపిడీ లేని సమాజం కోరుకున్న భగత్ సింగ్.

### కమ్యూనిస్టులు అధికారంలో ఉంటేనే యుద్ధాలు, సంక్షోభాలు ఉండవు...

### విద్య, వైద్యము, ఉపాధి, కూడు, గుడ్డు అందరికీ సోషలిజంలోనే సాధ్యం...

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య...

### భగత్ సింగ్ వర్ధంతి బైక్ ర్యాలీ ముగింపు సభ...



**అమీన్ పూర్ మార్చి : 22మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** స్వతంత్ర పోరాట యోధుడు విప్లకారుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బీరంగూడలో బైక్ ర్యాలీ ముగింపు సభ జరిగినది ఈ సభలో ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య హాజరై ఆయన మాట్లాడారు ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ మార్క్సిస్టుగా మారాడని ఆయన అన్నారు చిన్నతనంలోనే బ్రిటిష్ కు వ్యతిరేకంగా పోరాడు ఉరికంభం ఎక్కిన విప్లవ యోధుడని ఆయన కొనియాడారు కమ్యూనిస్టులు అధికారంలోకి రావాలని అప్పుడే దోపిడీ లేని సమాజం ఉంటుందని ఆయన కోరుకున్నాడు ఆయన ఆశయాల కోసం ఇప్పటి యువతరం పోరాడాలని ఆయన బాటలో నడవాలని ఆయన విజ్ఞప్తి వేశారు కమ్యూనిస్టులు అధికారంలో ఉంటేనే యుద్ధాలు సంక్షోభలు ఉండవని ఆయన అన్నారు కమ్యూనిస్టులు అధికారంలో ఉంటేనే విద్య వైద్యము ప్రజలందరికీ అందుతుందని పేదరికము నిరుద్యోగము ఆత్మహత్యలు ఏమి ఉండవని అందరికీ కోడుగుడ్డ ఉంటుందని ఆయన అన్నారు భగత్ సింగ్ ను ఆర్ఎస్ఎస్ బిజెపి బుట్టలు వేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయని దీనిని ప్రజలందరూ తిప్పి కొట్టాలని ఆయన అన్నారు భారతదేశ చరిత్ర మొత్తం బిజెపి ఆర్ఎస్ఎస్ వ్యక్తీకరిస్తుందని ఆయన అన్నారు అంబేద్కర్ను గాంధీని ప్రజలు ఎక్కువగా నమ్మే నాయకులను బిజెపి వాళ్లు తమ కలరు వేస్తున్నారని ఆయన అన్నారు భారత దేశ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని తుంగలో తొక్కుతున్నారని అన్నారు మోడీ చేతగానితనం వల్లనే దేశంలో గ్యాస్ పెట్రోల్ ధరలు పెరుగుతున్నాయని ముందుచూపు లేదని ఆయన అన్నారు ఒక్కరోజు ముందు హిజ్రాలు పర్యటన మోడీ చేశారని ఆయన అన్నారు అమెరికన్ సామ్రాజ్యం వాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఎం నాయకులు మాణిక్ , పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, జార్జ్, సురేష్, మూర్తి, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర కాలనీ సొసైటీ ఎన్నికల ఫలితాలు విడుదల: తొమ్మిది మంది డైరెక్టర్ల విజయం

### మల్లేష్ ప్యానెల్ హవా..

### అభివృద్ధి బాటలో నడుస్తామన్న విజేతలు

**అమీన్‌పూర్, మార్చి 22:మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరం గూడ రాఘవేంద్ర రెసిడెన్షియల్ సొసైటీ ఎన్నికలు ఆదివారం ఉత్కంఠభరితంగా సాగాయి. మొత్తం 18 మంది అభ్యర్థులు పోటీ పడగా, కాలనీ వాసులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎన్నికల సరళి:ఈ ఎన్నికల్లో మొత్తం 481 ఓట్లకు గాను 284 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల అధికారులు పకడ్బందీగా పోలింగ్ మరియు లెక్కింపు ప్రక్రియను పూర్తి చేశారు. అత్యధిక ఓట్లు సాధించిన తొమ్మిది మంది అభ్యర్థులు మేనేజింగ్ కమిటీ డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

**విజయం సాధించిన డైరెక్టర్లు వీరే:**

1.జనార్దన్ రెడ్డి2.మల్లేష్3.గోపి ముదిరాజ్4.ప్రసాద్ రావు5.గుగ్గిల గోపి6.కైలా జనార్దన్ రెడ్డి7.రమాదేవి8.దేవి9.కృష్ణవేణి

అభివృద్ధికి కట్టుబడి ఉంటాం: డైరెక్టర్ మల్లేష్ బృందం

విజయం సాధించిన అనంతరం మల్లేష్ ప్యానెల్ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో గెలిపించిన కాలనీ వాసులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "కాలనీలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారమే మా మొదటి ప్రాధాన్యత. మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, విద్యుత్ వంటి ప్రతి అంశంపై దృష్టి సారిస్తాం. అందరినీ సమన్వయం చేసుకుంటూ రాఘవేంద్ర కాలనీని అభివృద్ధి బాటలో నడిపిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.

**ఈరోజు ఆఫీస్ బేరర్ల ఎన్నిక:**

నేడు ఎన్నుకోబడిన తొమ్మిది మంది డైరెక్టర్లతో ఈరోజు (సోమవారం) ఉదయం 10:00 గంటలకు మేనేజింగ్ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సొసైటీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ మరియు ట్రెజరర్ (ఆఫీస్ బేరర్స్) ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని అధికారులు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు సహకరించిన కాలనీ సభ్యులకు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ పెద్దలు, రాఘవేంద్ర కాలనీవాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..






## ఐలాపూర్‌లో వైభవంగా మల్లన్న, రేణుక ఎల్లమ్మ జాతర

### ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**అమీన్‌పూర్, మార్చి 22:మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో వెలసిన మల్లన్న స్వామి మరియు రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల కోలాహలంతో కిక్కిరిసిపోయింది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**ముఖ్య అతిథిగా హాజరైన కాట సుధా శ్రీనివాస్ గౌడ్:** ఈ జాతర మహోత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు ఘనస్వాగతం పలికారు.

**గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి:** అనంతరం ఆమె మాట్లాడుతూ.. "మన సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీకలు. ఐలాపూర్ గ్రామ ప్రజలందరిపై మల్లన్న స్వామి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉండి, అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను. భక్తిభావంతో జరుపుకునే ఇలాంటి ఉత్సవాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్, ఐలాపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్, మాణిక్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు, బిక్షపతి,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail. medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..

## “స్కిల్డ్ యూత్ ... బ్రైట్ ఫ్యూచర్”

యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ కిందికి మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో నడుస్తున్న ఈ వర్సిటీకి మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. విద్యా కమిషన్ ప్రతిపాదించిన ‘విద్యా విధానం-2026’ సిఫార్సుల మేరకు ఈ ఏకీకృత విధానాన్ని అమలు చేస్తున్నారు.

**గ్లోబల్ జాబ్ మార్కెట్టే లక్ష్యం**

ఈ నూతన వ్యవస్థలో ఇంటర్మీడియట్ వొకేషనల్ కోర్సులతో పాటు, విదేశీ ఉద్యోగాల కల్పన కోసం ఏర్పాటు చేసిన ‘తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ’ని కూడా భాగం చేశారు. దీనివల్ల విద్యార్థులకు శిక్షణ పూర్తికాగానే నేరుగా విదేశాల్లో లేదా మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు పొందే అవకాశం కలుగుతుంది. సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు పెద్దపీట వేయడం వల్ల నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## కట్టెల పొయ్యే దిక్కు..

“గ్యాస్ డెలివరీ అయినట్లు” సెల్‌ఫోన్లకు మెసేజ్‌లు రావడం కలకలం రేపుతోంది. దీనిపై ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నిస్తే.. అది కేవలం సాంకేతిక సమస్య అని దాటవేస్తున్నారు. బుక్ చేసుకున్న వారం రోజులైనా సిలిండర్ ఇంటికి రాకపోవడంతో, జనం పనులు మానుకుని ఏజెన్సీల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఉదయం ఐదు గంటల నుంచే ఖాళీ సిలిండర్లతో క్యూ లైన్లలో నిలబడుతున్నా, స్టాక్ లేదంటూ బోర్డులు పెట్టడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

**బ్లాక్ మార్కెట్ దందా?**

గృహ వినియోగ గ్యాస్‌ను ఏజెన్సీ నిర్వాహకులు పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని వినియోగదారులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. కొందరు ఏజెన్సీ సిబ్బంది కస్టమర్లతో దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. మరోవైపు, ప్లాంట్ల నుంచి స్టాక్ రావడం ఆలస్యం కావడం వల్లే పంపిణీలో జాప్యం జరుగుతోందని ఏజెన్సీల ప్రతినిధులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చే గ్యాస్ కొరత వార్తలను నమ్మవద్దని వారు కోరుతున్నారు. గ్యాస్ పంపిణీ సక్రమంగా లేకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. పనులకు వెళ్లేవారు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు సమయానికి భోజనం లేక ఇబ్బంది పడుతున్నారు. గ్యాస్ అందక తిరిగి పాత రోజుల్లాగే కట్టెల పొయ్యిపై వంట చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, ఏజెన్సీలపై నిఘా ఉంచాలని, సామాన్యులకు గ్యాస్ సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఓటర్ల కు ఈసీ ‘రెడ్ కార్పెట్’

**న్యూఢిల్లీ:** ఐదు రాష్ట్రాల ఎన్నికల రణం మొదలవుతున్న వేళ, ఓటరు నాడిని పట్టుకునేందుకు రాజకీయ పార్టీలు తపిస్తుంటే.. ఓటరు సౌకర్యాల కోసం కేంద్ర ఎన్నికల సంఘం నడుం బిగించింది. ఓటు వేయడానికి వచ్చే సామాన్యుడికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా 2,18,807 పోలింగ్ కేంద్రాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించింది.

సాధారణంగా పోలింగ్ కేంద్రాల్లోకి ఫోన్లను అనుమతించరు. కానీ ఈసారి ఓటర్ల సౌకర్యార్థం ‘మొబైల్ డిపాజిట్ సెంటర్లు’ ఏర్పాటు చేస్తున్నారు. ఓటరు తన ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసి అక్కడ ఉన్న వాలంటీర్‌కు ఇచ్చి, ఓటు వేసిన తర్వాత సురక్షితంగా తిరిగి తీసుకోవచ్చు.

పోలింగ్ కేంద్రాల్లో ‘టాప్-6’ వసతులు:

దాహార్తి తీర్చే తాగునీరు: ప్రతి బూత్ వద్ద చల్లని తాగునీటి సదుపాయం.

వేచి ఉండేందుకు షెల్టర్: ఎండ నుంచి రక్షణ కోసం ప్రత్యేక వెయిటింగ్ ఏరియా, కూర్చునేందుకు బెంచీలు.

దివ్యాంగులకు ర్యాంప్‌లు: శారీరక వికలాంగులు, వృద్ధుల కోసం సరైన వాలుతో కూడిన దారి.

వెలుతురు జిమ్మే లైటింగ్: ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లలో స్పష్టమైన కాంతి.

సహాయక కేంద్రాలు : మీ పేరు, వరుస సంఖ్యను నిమిషాల్లో వెతికి పెట్టేందుకు బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారు.

స్పష్టమైన సూచికలు: అభ్యర్థుల వివరాలు, ఐడెంటిటీ కార్డుల జాబితాతో కూడిన రంగుల పోస్టర్లు.

పారదర్శకతకు ‘ర్యాండమైజేషన్’ కవచం

ఈవీఎంల కేటాయింపులో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా, రాజకీయ పార్టీల సమక్షంలో కంప్యూటర్ ఆధారిత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఈసీ పూర్తి చేసింది. ఏ నియోజకవర్గానికి ఏ మిషన్ వెళ్తుందో చివరి నిమిషం వరకు ఎవరికీ తెలియదు.

ఎలక్షన్ క్యాలెండర్:

ఏప్రిల్ 9: కేరళ, పుదుచ్చేరి, అసోం (ఏక కాలంలో).

ఏప్రిల్ 23 ఒ 29: బెంగాల్ అసెంబ్లీ యుద్ధం.

ఏప్రిల్ 23: తమిళనాడులో పోలింగ్.

మే 4: దేశం మొత్తం ఎదురుచూస్తున్న ‘మహా తీర్పు’

## యాదగిరిగుట్టలో భక్తుల సందోహం

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. వారాంతం మరియు సెలవు దినం కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం తెల్లవారుజాము నుండే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరడంతో కొండపైన పరిసరాలన్నీ భక్తజన సంద్రంగా మారాయి.

నిరీక్షణ తప్పదు..

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రద్దీ దృష్ట్యా:

ధర్మ దర్శనం : సుమారు 2 గంటల సమయం పడుతోంది.

ప్రత్యేక దర్శనం: సుమారు 1 గంట సమయం పడుతోంది.



క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు, పాలు వంటి సౌకర్యాలను సిబ్బంది పంపిణీ చేస్తున్నారు.

వ్రత మండపాల్లో కోలాహలం

కేవలం దర్శనాలే కాకుండా, కొండపైన ఉన్న వ్రత మండపాలు కూడా భక్తులతో నిండిపోయాయి. స్వామివారికి మొక్కులు చెల్లించుకునేందుకు వందలాది మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్నారు. వాహనాల రాకపోకలతో కొండపై పార్కింగ్ ప్రదేశాలు కూడా నిండిపోయాయి. రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో, దర్శనానికి వచ్చే భక్తులు సమయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణ ప్రణాళికలు చేసుకోవాలని ఆలయ అధికారులు సూచిస్తున్నారు.

## హోర్ముజ్ జలసంధిపై ఉత్కంఠ

**వాషింగ్టన్ మార్చి 22:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తారాస్థాయికి చేరాయి. ఇరాన్ తీరుపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంచలన హెచ్చరికలు జారీ చేశారు. 48 గంటల్లోగా ఎటువంటి ముందస్తు షరతులు లేకుండా హోర్ముజ్ జలసంధిని పునరుద్ధరించకపోతే, ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ ప్లాంట్లను పూర్తిగా ధ్వంసం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ‘ట్రూత్ సోషల్’ వేదికగా ట్రంప్ పోస్ట్ చేయడం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**క్షిపణి కేంద్రాలు, అణ్వాయుధ సామర్థ్యం ధ్వంసం!**

ఇరాన్‌పై చేపట్టిన మిలిటరీ ఆపరేషన్ విజయవంతమైందని, తమ లక్ష్యాలకు చేరువయ్యామని ట్రంప్ ప్రకటించారు. ఇప్పటికే ఇరాన్‌కు చెందిన క్షిపణి సామర్థ్యం, లాంచర్లు, యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ ఆయుధాలను అమెరికా దళాలు మట్టికరిపించినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేసే సామర్థ్యాన్ని, ఆ దేశ పారిశ్రామిక రంగాన్ని, నేవీ మరియు ఎయిర్ ఫోర్స్‌ను కోలుకోలేని విధంగా దెబ్బతీశామని ఆయన వివరించారు.

**మిత్రదేశాల రక్షణే మా బాధ్యత**

పశ్చిమాసియాలో తమ మిత్రదేశాలైన ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ వంటి దేశాల భద్రతకు తాము అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ట్రంప్ పునరుద్ఘాటించారు. అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని వినియోగించే దేశాలకు అవసరమైన సహాయం చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

**మారిన ట్రంప్ వ్యూహం?**

ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడులు నిర్వహించిన అమెరికా, అంతకుముందు తన మిలిటరీ ఆపరేషన్‌ను నిలిపివేయాలని భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, తాజా హెచ్చరికలతో ట్రంప్ తన వ్యూహాన్ని మార్చుకున్నట్లు కనిపిస్తోంది. యుద్ధాన్ని ఆపాలనుకున్న క్రమంలోనే.. ఇరాన్ పవర్ ప్లాంట్లను టార్గెట్ చేస్తామనడం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ హెచ్చరికలు పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పుతాయా లేక మరో భారీ యుద్ధానికి దారితీస్తాయా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

## జైలు గోడల మధ్య ‘ఊపిరి’ ఆడని రద్దీ:

**న్యూఢిల్లీ మార్చి 22:** దేశంలోని జైళ్లు నేరస్తులను సంస్కరించే నిలయాలుగా ఉండాల్సింది పోయి, సామర్థ్యానికి మించిన రద్దీతో నరకప్రాయంగా మారుతుండటంపై సుప్రీంకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఖైదీల హక్కులు, జైళ్లలో కనీస వసతులపై సుమోటోగా విచారణ చేపట్టిన అత్యున్నత ధర్మాసనం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఊపిరి సలపని అల్టిమేటం జారీ చేసింది.

**అంకెలు తేలాల్సిందే.. అఫిడవిట్ దాఖలు కావాల్సిందే!**

జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం కేవలం మాటలతో సరిపెట్టకుండా, కచ్చితమైన గణాంకాలను కోరింది.

డెడ్ లైన్: 2026 మే 18 లోగా అన్ని రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులు అఫిడవిట్లు సమర్పించాలి.

కటాఫ్ తేదీ: 2026 మార్చి 1 నాటికి ప్రతి జైలులో ఉన్న ఖైదీల సంఖ్య ఎంత? అక్కడ ఉండాల్సిన అసలు సామర్థ్యం ఎంత? అనే వివరాలను బహిర్గతం చేయాలి. జైళ్లలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలతో పాటు, వాటిని భర్తీ చేసేందుకు యుద్ధప్రతిపాదికన తీసుకుంటున్న చర్యలేమిటో వివరించాలని కోర్టు స్పష్టం చేసింది.

**జైలులో బాల్యం.. తల్లుల భద్రతపై ఆవేదన**

తప్పు చేసిన తల్లులతో పాటు జైలు జీవితం గడుపుతున్న నిష్కల్మషమైన చిన్నారుల పరిస్థితిపై సుప్రీంకోర్టు తీవ్ర భావోద్వేగానికి లోనైంది. ఆ చిన్నారులకు అందుతున్న విద్యావకాశాలు, ఆరోగ్య సదుపాయాలపై స్పష్టమైన రిపోర్ట్ కోరింది. జైలు గోడల మధ్య పెరుగుతున్న బాల్యం చితికిపోకుండా ఉండాలంటే తక్షణమే పాలనా సంస్కరణలు చేపట్టాలని ధర్మాసనం అభిప్రాయపడింది.

**సంస్కరణలే ఏకైక మార్గం!**

కేవలం పాత రికార్డులు చూపి కాలయాపన చేయవద్దని, తాజా సమాచారంతోనే విచారణను ముందుకు తీసుకెళ్తామని కోర్టు తేల్చి చెప్పింది. అమికస్ క్యూరీ అందించిన నివేదికల ఆధారంగా, దేశవ్యాప్త జైళ్లలో సమూల మార్పుల కోసం మే 26న తదుపరి విచారణ జరగనుంది.

## సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగిరేయండి..

బటన్ నొక్కి విడుదల చేశారు.

**రాజకీయాలు వేరు.. అభివృద్ధి వేరు**

గత పాలకులు ప్రతిపక్ష నియోజకవర్గాల పట్ల వివక్ష చూపారని, తాను మాత్రం అటువంటి వ్యక్తిని కాదని సీఎం స్పష్టం చేశారు. “నేను నాయకులతో విభజిస్తాను కానీ, ప్రజల పట్ల వివక్ష చూపను. అదే ఉద్దేశం ఉంటే ఈ పామాయిల్ ఫ్యాక్టరీని నా సొంత నియోజకవర్గం కొడంగల్‌కు తీసుకెళ్లేవాడిని. సిద్దిపేట అభివృద్ధికి కూడా భారీగా నిధులు కేటాయించాను” అని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే, ఆ ఎమ్మెల్యేకు ఖచ్చితంగా మంత్రి పదవి ఇస్తానని ఈ సందర్భంగా ఆయన భారీ హామీ ఇచ్చారు.

**రైతు సంక్షేమానికి రూ. 1.40 లక్షల కోట్లు**

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతు సంక్షేమం విషయంలో వెనకడుగు వేయడం లేదని సీఎం భరోసా ఇచ్చారు. 45 రోజుల్లో మూడు విడతలుగా మొత్తం రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తాం. వరికి బోనస్ ఇస్తున్నామని, ఇప్పటికే ఉచిత విద్యుత్ మరియు రుణమాఫీ అమలు చేశామని గుర్తు చేశారు. ఇప్పటివరకు రైతుల కోసం తమ ప్రభుత్వం రూ. 1.40 లక్షల కోట్లు ఖర్చు చేసిందని వివరించారు.

**యూరియా కొరతపై ఆందోళన**

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా భవిష్యత్తులో యూరియా కొరత ఏర్పడే ప్రమాదం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రామగుండం ఫ్యాక్టరీలో తయారయ్యే యూరియా మొత్తం మన రాష్ట్ర రైతులకే దక్కేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని బీజేపీ ఎంపీలను ఆయన కోరారు. నిజామాబాద్‌లోని అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకుని మన పంటలను అంతర్జాతీయ స్థాయికి ఎగుమతి చేసేలా రైతులు ఎదగాలని ఆకాంక్షించారు.

**మహిళలే వ్యాపారవేత్తలు**

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో అంబానీ, అదానీ వంటి బడా వ్యాపారవేత్తలు మాత్రమే చేసే సౌర విద్యుత్ వ్యాపారాన్ని, ఇప్పుడు మహిళా సంఘాలతో చేయిస్తున్నామని గర్వంగా ప్రకటించారు.

## కాంగ్రెస్‌కు ‘జీవన్’ మరణ శాసనం

**జగిత్యాల మార్చి 22:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయ ఉద్ధండుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా పార్టీకి వెన్నెముకలా నిలిచిన ఆయన, ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజకీయ ప్రస్థానంలో ఎదురైన పరిస్థితులు, పార్టీలో జరుగుతున్న పరిణామాలపై అనుచరులకు బహిరంగ లేఖ రాశారు.

**ఆత్మాభిమానం వర్సెస్ అధికారం**

గత 20 నెలలుగా తాను తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నానని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. “ఆత్మాభిమానం చంపుకొని, గౌరవాన్ని వదులుకొని ఇంకా కాంగ్రెస్‌లో కొనసాగలేను. మీకు దండం.. మీ పార్టీకి దండం” అంటూ మంత్రుల ముందే తెగేసి చెప్పారు. శనివారం నాడు మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆయన నివాసానికి వచ్చి గంటకు పైగా చర్చలు జరిపినా, జీవన్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.

**సంజయ్ రాకతో మొదలైన విభేదాలు**

బీఆర్ఎస్ నుంచి గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడం జీవన్ రెడ్డికి అశనిపాతంలా మారింది. నియోజకవర్గంలో తన ప్రాధాన్యత తగ్గించడం, ఫిరాయించి వచ్చిన నేతకు అధిష్ఠానం మద్దతు పలకడం ఆయనను తీవ్ర వేదనకు గురిచేసింది. ఇదే విషయాన్ని ఆయన మంత్రుల వద్ద ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

**మార్చి 25న రాజకీయ నిర్ణయం**

భవిష్యత్ ప్రణాళికను ప్రకటించేందుకు మార్చి 25న ఉదయం 10 గంటలకు జగిత్యాలలోని బండారి గార్డెన్‌లో కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో భారీ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 27వ తేదీ నుంచి ‘గ్రామ బాట’ పట్టనున్నట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను సేకరించి, ఏ పార్టీలో చేరాలనే దానిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## అదుపుతప్పిన వేగం ఛిద్రమైన ఆటో.

**వికారాబాద్ మార్చి 22:** జిల్లాలోని పూడూరు మండలంలో సోమవారం తెల్లవారుజామున పెను ప్రమాదం సంభవించింది. రాకంచర్ల గ్రామ సమీపంలో వేగంగా వచ్చిన ఒక కారు, ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు.

**కుటుంబమంతా ఆస్పత్రి పాలే..** ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను కొడంగల్ మండలం ఫర్సాపూర్ తండావాసులుగా గుర్తించారు. కారు ఢీకొట్టిన ధాటికి ఆటో పూర్తిగా ధ్వంసమవగా, క్షతగాత్రులు రక్తపు మడుగులో పడి ఉన్నారు.

**హైదరాబాద్‌కు తరలింపు** క్షతగాత్రుల పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో, స్థానికులు మరియు పోలీసుల సాయంతో వారిని ప్రాథమిక చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో, మెరుగైన వైద్యం కోసం బాధితులను వెంటనే హైదరాబాద్‌లోని గాంధీ లేదా ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి, అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. కారు డ్రైవర్ అదుపులో ఉన్నారా లేదా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# కరీంనగర్‌లో రెనె వారి ఉచిత వైద్య శిబిరం

### విశేష స్పందన
### రెనె ఆస్పత్రి ఛైర్మన్ డా.బంగారి స్వామి దాతృత్వం..
### బంగారి లక్ష్మీ మైసయ్య స్మారకార్థం ఫ్రీ మెడికల్ క్యాంప్
### ఉచితంగా వైద్య పరీక్షలు, ఔషధాల పంపిణీ

**కరీంనగర్, మార్చి 22(ప్రజా ముద్ర న్యూస్) :** కరీంనగర్ నగరంలో ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదివారం రోజు ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. రెనె ఆస్పత్రి మరియు బంగారి లక్ష్మీ మైసయ్య స్మారకార్థం శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరీంనగర్ లయన్స్ క్లబ్ వారి సహకారంతో నగర పరిధిలోని జగిత్యాల వెదిరే రోడ్ వసుధ ఫంక్షన్ హాల్‌లో ఉచిత వైద్య శిబిరం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కరీంనగర్ నగర పరిధిలోని ప్రజలు ఫ్రీ మెడికల్ క్యాంప్ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారు. ట్రస్ట్ మరియు రెనె ఆస్పత్రి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా పలు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం రక్తపోటు, షుగర్, సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా అందించారు. ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది. ఈ వైద్య శిబిరానికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. వైద్యుల సేవలు, శిబిరం నిర్వహణపై జిల్లా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు, వైద్య సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. ప్రజలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని స్థానికులు కోరారు.

# నేషనల్ ఎక్స్ సర్వీస్ మెన్ కోఆర్డినేషన్ కమిటీ(ఎన్ ఈ ఎక్స్ సి సి) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

(స్పెషల్ కరస్పాండెంట్)

హైదరాబాద్,మార్చి,22, మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)నేషనల్ ఎక్స్ సర్వీస్ మెన్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్ఈఎక్స్‌సీసీ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీని ఆదివారం బొల్లారం లోని వెటర్న్స్ ఎయిర్ వారియర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో జరిగిన ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశానికి కమిటీ అధ్యక్షుడు సర్వర్ అలీ అధ్యక్షత వహించారు.సమావేశం ప్రారంభంలో ఇటీవల మృతి చెందిన (ఎన్ఈఎక్స్‌సీసీ) వెటర్న్ చైర్మన్ కీర్తిశేషులు లింగాల జగన్ రెడ్డి ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల మౌన ప్రార్థన నిర్వహించారు.అనంతరం అధ్యక్షుడు సర్వర్ అలీ మాట్లాడుతూ, ఎక్స్ సర్వీస్ మెన్ మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం పలు ముఖ్య అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా ఎక్స్ సర్వీస్ మెన్ కోసం ఇంటర్నల్ మెడికల్ సదుపాయాలను విస్తరించి, ఆసుపత్రుల్లో పడకల సంఖ్య పెంచాలని, ప్రత్యేక గదుల కేటాయింపును మెరుగుపరచాలని సూచించారు.అలాగే ఎంసీఓల ద్వారా రిజర్వేషన్ కోటాను పెంపొందించడంతో పాటు, రాష్ట్రంలో లిక్కర్ ధరలను నియంత్రించాలని, పండుగల సీజన్లలో కోటాను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారుఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి జగన్నాథం వార్షిక నివేదికను సభకు వినిపించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహించగా, అధ్యక్షుడిగా సర్వర్ అలీ, ఉపాధ్యక్షుడిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ వైస్ ప్రెసిడెంట్ పి.ఎల్. రవీందర్ నాయుడు, జనరల్ సెక్రటరీగా జగన్నాథం, కోశాధికారిగా శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా ఎస్. ప్రభాకర్, పి.భగవంత్ రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిటీ అధికారికంగా ప్రకటించింది.ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు పి.ఎల్. రవీందర్ నాయుడు మాట్లాడుతూ,ఎక్స్ సర్వీస్ మెన్ సంక్షేమం కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వెటర్న్స్ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేస్తామని చెప్పారు.

ఆరోగ్య, ఉపాధి, గృహ సదుపాయాలు, పింఛన్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సభ్యుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో వెటర్న్స్ వారియర్స్, ఎక్స్ సర్వీస్ ఎయిర్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు. సమావేశం హుందాతనంగా, క్రమబద్ధంగా జరిగి, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చిందని సభ్యులు అభిప్రాయపడ్డారు. కాగా శివ కుమార్ వందన సమర్పణ గావించగా జాతీయ గీతం తో కార్యక్రమాన్ని ముగించారు.







# సేవా పథంలో కోటే హరీష్..
# ఐదు చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్!

## ప్రజల దాహార్తి తీర్చేందుకు హరీష్ చేస్తున్న కృషి అభినందనీయం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
## ఎమ్మెల్యే జీఎంఆర్ ఆశీస్సులతో సేవా కార్యక్రమాల్లో దూసుకుపోతున్న కోటే హరీష్

రామచంద్రపురం మార్చి : 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

ప్రజల కష్టాలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపట్టడంలో నియోజకవర్గ యువ నాయకత్వం ముందుంటోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ యూత్ పటాన్చెరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కోటే హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు చలివేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చలివేంద్రాల నిర్వాహకుడు కోటే హరీష్, ఎమ్మెల్యే ని, మాజీ సర్పంచ్ సోమిరెడ్డిని, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**హరీష్ సేవా దృక్పథం అందరికీ ఆదర్శం: ఎమ్మెల్యే జీఎంఆర్**

ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కోటే హరీష్ పై ప్రశంసల జల్లు కురిపించారు:“ఎండలు మండిపోతున్న వేళ సామాన్య బాటసారులకు తాగునీరు అందించాలనే సంకల్పంతో హరీష్ ఐదు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయం.”“నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కోటే హరీష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.”“ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం వల్ల యువ నాయకులపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని” ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే అడుగుజాడల్లో ప్రజల సేవకే నా అంకితం: కోటే హరీష్**

అనంతరం కోటే హరీష్ మాట్లాడుతూ తన స్పందనను తెలియజేశారు“మా నాయకుడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలు చేపడుతున్నాను. బిజీగా ఉన్నా మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన ఎమ్మెల్యే గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.”“ఎమ్మెల్యే గారి ఆశీస్సులు, పెద్దల దీవెనలు ఉంటే నియోజకవర్గంలో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మనిషిగా నిలబడతాను.”“నాతో పాటు శ్రమించిన బిఆర్ఎస్ మిత్రులందరికీ, సహకరించిన నాయకులకు ధన్యవాదాలు” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాముల గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు కె.హెచ్.=వై. యువసేన సభ్యులు పాల్గొన్నారు.









# వసంతకాలంలో గొంతు ఎండిపోవడం... కారణాలు, నివారణలు ఇవే!

డెస్క్, మార్చి 22 : శీతాకాలం ముగిసి వసంతకాలం ప్రారంభమయ్యే సమయానికి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఈ సమయంలో చాలా మందిలో గొంతు ఎండిపోయినట్టు, గరుకుగా లేదా బిగుసుకున్నట్టు అనిపించడం సాధారణ సమస్యగా మారుతోంది. పూలు పూసే ఈ కాలంలో గాలిలో పుప్పొడి స్థాయిలు పెరగడం, వాతావరణ మార్పులు వేగంగా జరగడం వల్ల శ్వాసనాళాలపై ప్రభావం పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అలర్జీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. వసంతకాలంలో గొంతు సమస్యలకు అనేక కారణాలు ఉన్నాయి. చెట్లు, గడ్డి నుంచి విడుదలయ్యే పుప్పొడి కణాలు శ్వాసలోకి వెళ్లినప్పుడు శరీరం ప్రతిచర్యగా హిస్టమిన్స్ విడుదల చేస్తుంది. దీంతో ముక్కు, గొంతులో వాపు ఏర్పడి గొంతు ఎండిపోవడం, దురద, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే పోస్ట్-నాసల్ డ్రిప్ కూడా ఒక ప్రధాన కారణం. ఈ పరిస్థితిలో మ్యూకస్ గొంతు వెనుక భాగంలో చేరి నిరంతరం జారుతూ చికాకు కలిగిస్తుంది. పొడి గాలి, ధూళి, కాలుష్యం, ఎసి గదుల్లో తేమ తగ్గిపోవడం వంటి అంశాలు కూడా గొంతు ఎండిపోవడానికి కారణమవుతాయి.ఈ సమస్యను తగ్గించడానికి కొన్ని సులభమైన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రోజంతా ఎక్కువ నీరు తాగడం వల్ల గొంతు తడిగా ఉండి ఉపశమనం లభిస్తుంది. గోరువెచ్చని నీటిలో తేనె కలిపి తాగడం, హెర్బల్ టీలు, సూప్‌లు తీసుకోవడం వల్ల గొంతు సాంత్వన పొందుతుంది. అలాగే ఉప్పునీటితో గార్గిల్ చేయడం గొంతులో వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. గదిలో తేమను పెంచేందుకు హ్యూమిడిఫైయర్ వాడటం కూడా మంచిదని వైద్యులు చెబుతున్నారు. పుప్పొడి ఎక్కువగా ఉన్న రోజుల్లో కిటికీలు మూసి ఉంచడం, బయట నుంచి వచ్చాక స్నానం చేయడం, గాలి శుద్ధి పరికరాలను వాడడం వంటి చర్యలు అలర్జీ కారకాలను తగ్గిస్తాయి. పొగ త్రాగడం, అధిక కాఫీ తీసుకోవడం వంటి అలవాట్లను తగ్గించడం మంచిది. అయితే గొంతు సమస్యలు రెండు వారాలకు మించి కొనసాగితే, జ్వరం లేదా మింగడంలో ఇబ్బంది ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. సరైన జాగ్రత్తలు పాటిస్తే వసంతకాలాన్ని ఆరోగ్యంగా ఆస్వాదించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అవగాహన కార్యక్రమం

## సేవ్ వాటర్, సేవ్ నేషన్, నో గ్రీన్ నో బ్లూ,

చేగుంట మార్చి 22 మెదక్ టుడే న్యూస్చేగుంట మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘము ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు,నీటిని పొదుపు చేసుకోవడం నీటిని వృధాను అరికట్టడం అనేది నీటి దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం. ఎండాకాలంలో మినరల్ వాటర్ కాకుండా భూమిలో నుండి వచ్చిన స్వచ్ఛమైన నీటిని వాడుకోవాలి ఎందుకంటే మినరల్ వాటర్ లో కెమికల్ ఉంటది . బోర్ వాటర్ లో మినరల్స్ లవణాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి కెమికల్ వాటర్ని నివారించి స్వచ్ఛమైన నీటిని వాడుకోవాలి.ఎందుకంటే ప్రాణకోటికి మరియు జనజీవనానికి నీరు ఎంతో ముఖ్యమైనది







కాబట్టి ప్రతి ఒక్క వ్యక్తి నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి దీన్ని మొట్టమొదటిసారిగా ఐక్యరాజ్యసమితి 1993లో అధికారికంగా ప్రకటించింది దీని ఇతివృత్తం మానవ జీవనం మరియు జీవరాసులకు నీరు ఎంతో శ్రేష్టకరమైంది కాబట్టి మానవ కోటి నీటి పట్ల పారిశుద్ధంపట్ల ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కలిగి ఉండి నీటిని పొదుపుగా ఉంచుకోవాలని దీని యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు విష్ణు కుమార్, ఉపాధ్యక్షులు ఎర్ర యాదగిరి, పుర ఆగం, కార్యదర్శి సత్యనారాయణ, మద్దూరి రాజు పొట్టి బాబు, ఎర్ర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



అమీన్ పూర్ మార్చి :22మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు మల్లేష్, భాస్కర్ గౌడ్, కృష్ణ, మాణిక్ యాదవ్ సీనియర్ నాయకులు సత్యనారాయణ, రుశ్వంత్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

